కర్నూలు | నంద్యాల
వార్త
5 సెప్టెంబర్ , 2023 మంగళవారం పేజీలు 4

అర్జీలను సత్వరమే పరిష్కరించండి - ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య

జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం

కర్నూలు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త : జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను సత్వరమే నాణ్యతతో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఇంఛార్జి కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. ల్యాండ్ లింకేజేస్‌కు సంబంధించి ఆధార్ సీడింగ్, మ్యూటేషన్స్‌కు సంబంధించి ఫార్మ్ 8 జనరేట్ ను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తహశీల్దార్లను ఆదేశించారు. అదే విధంగా మండలాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్ల తనిఖీ 31వ తేది ఆగస్టు నుంచి జరుగుతుందని సంబంధిత ఏఈఆర్ఓ/ తహశీల్దార్లు ఫిజికల్ వెరిఫికేషన్ చేసి సెప్టెంబరు 15వ తేదిలోపు తనిఖీ నివేదిక అందజేయాలన్నారు. రేషన్ బియ్యం సరఫరా చేసే ఎండియూ ఆపరేటర్లు ఇంటింటికీ వెళ్లి బియ్యం సరఫరా చెయ్యడం లేదన్న ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, అందుకుగాను సంబంధిత మండలాల తహశీల్దార్లు నెలకు ఒకసారి ఎండియూ ఆపరేటర్లతో సమీక్షలు నిర్వహించుకొని రేషన్ బియ్యం సజావుగా ఇంటింటికి చేరేలా చర్యలు తీసుకోవాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లను జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.

హమ్మయ్య.. వర్షం కురిసింది..!

- రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు..
- జీవం పోసుకుంటున్న పైర్లు..పంటలు..
- రైతుల్లో వెల్లివిరుస్తున్న ఆనందం..
- సంతోషంగా పొలం పనుల్లో నిమగ్నం..

ఎట్టికేలకు వరుణుడు కరుణిస్తున్నాడు.. జిల్లాలో గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా జలవనరులైన చెరువులకు నీటి రాక ప్రారంభమైంది.. నెలల తరబడి వర్షాలు కురువక పోవడం, ఉష్ణోగ్రత ఏ మాత్రం తగ్గక పోవడంతో ఎండిపోతున్న తోటలకు, పైర్లకు వర్షాలు ఊతమిచ్చాయి.. పైర్లకు ఎంతో మేలు జరుగుతుంది.. కొన్ని రోజులుగా ఇదే విధంగా వర్షాలు కురవాలని రైతులు కోరుకుంటున్నారు.. ముఖ్యంగా మొలకెత్తిన వాణిజ్య పంటలకు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ప్రయోజనం చేకూరనుంది.. దీంతో రెండోసారి దుక్కులకు రైతులు సిద్ధం చేసుకుంటున్నారు..

• వివరాలు 2లో

మెడికల్ కళాశాల పిజి సీట్ల.. గోల్‌మాల్ వ్యవహారం..!

- రూ.50 కోట్ల నుండి రూ.60 కోట్ల అక్రమం
- ఫేక్ మరియు ఫోర్జరీ లేఖ సృష్టించిన వారిపై చర్యలు

నంద్యాల విద్య,సెప్టెంబరు 4, ప్రభాతవార్తః

ప్రైవేట్ మెడికల్ వైద్యకళాశాలల్లో ఒక్క పిజి సీటు కొత్తగా రావాలన్నా అనేక నిబంధనలు పాటించాలి అలాంటి నంద్యాల్లో ప్రైవేట్ కళాశాలకు ఒకేసారి పిజి కోర్సుల్లో జనరల్ సర్జరీకి 13 సీట్లు, జనరల్ మెడిషిన్‌కు 17 సీట్లు, గైనిక్‌కు 12 సీట్లు రావడం పలు అనుమానాలకు తావిస్తుంది. మెడికల్ కళాశాల వారికి 25 పిజి సీట్లు, అసెస్‌మెంట్ మరియు రేటింగ్ బోర్డు, నేషనల్ మెడికల్ కమిషన్ ద్వారా అదనంగా కేటాయించారని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఆ లేఖ తప్పు అని ఎంఎఆర్‌బి వారు నం.ఎం-19011/33/2023-ఎంఎఆర్‌బి డేటెడ్ 29-08-2023న ఓ పబ్లిక్ నోటీసు ద్వారా తెలియజేసినారు ఈ నోటీసు పరిగణలోకి తీసుకొని డా.వైయస్ఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం అధికారులు పిజి మెడికల్ సీటు కేటాయింపును తాత్కాలికంగా నిలిపివేసింది. లేఖ సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. దీనిపై కొందరు హైకోర్టులో ఓ ప్రైవేట్ పిటిషన్ దాఖలు చేసేందుకు సిద్ధమయినట్లు తెలిసింది. ఈవిషయంపై దొంగ సర్టిఫికెట్లు సృష్టించిన యాజమాన్యంపై ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అధికారులు సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జీతో సమగ్ర విచారణ జరిపించాలని అవాజ్ కమిటీ జిల్లా అధ్యక్షులు మస్తాన్‌వలి డిమాండ్ చేశారు. దీనిపై నిజనిజాలు వెలుగులోకి తేవాలని అధికారులను, కలెక్టరు ఎస్పీ స ్పందించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రస్తు విద్యాసంవత్సరానికి రాష్ట్రంలోని వైద్యకళాశాలల్లో ఉన్న కన్వీనరు మరియు యజమాన్య కోటాలోని సీట్లకు భర్తీలో భారీగా అవినీతికి పాల్పడినట్లు నంద్యాలపట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యకళాశాల యజమాన్యం అధిక సీట్లను కేటాయించి విద్యార్థులను మోసగించి వారి తల్లిదండ్రులను తీవ్రమైన మనస్థాపానికి కలిగించి సుమారు కోట్ల రూపాయలు దండుకున్న వైనం. 2023-24 విద్యాసంవత్సరానికి గాను పిజి సీట్లు కేటాయించడానికి వైయస్ఆర్ హెల్త్ యూనివర్శిటి అధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించడమైంది. ఈనెలలో విద్యార్థులకు వారికి కేటాయించిన కళాశాలల్లో చేరాల్సి ఉంది.ఎన్ఎంసి నిబంధనల ప్రకారం ఉండాల్సిన సౌకర్యాలు చాల వైద్య కళాశాలల్లో సరిగా ఉండవు. ఇందులో నంద్యాల జిల్లాలోని ఓ ప్రైవేట్ మెడికల్ కళాశాల కూడ ఇందుకు మినహాంపు ఏమి కాదు. ఎన్ఎంసి తనిఖీ బృందాలు వచ్చే సమయంలో అనేక జిమ్మికులు చేస్తు మౌలిక వసతులను అప్పటికప్పడు తాత్కాలికంగా సమకూరుస్తారు. తనిఖీలకు వచ్చే బృందాలకు ఇవన్ని తెలిసినా వారు పట్టించుకోక పోవడం విశేషం.

పెద్దకొట్టాల దారిలో.. వ్యక్తి దారుణ హత్య..!

నంద్యాల క్రైం,సెప్టెంబరు 4, ప్రభాతవార్తః

పెద్ద కొట్టాల అయ్యలూరు మధ్య సోమవారం నర్సోజీ (40) అనే వ్యక్తిని దారుణంగా కత్తులతో పొడిచి హత్యచేసిన దుర్ఘటన చోటుచేసుకుంది. నర్సోజీ హత్య ఇటీవల భార్యభర్తల గొడవలా లేక ఏ కారణం చేతనైనా హత్యగావించబడ్డారా అన్న కోణంలో పోలీస్ విచారణలో తెలనుంది. హత్య సంఘటన తెలుసుకున్న ఎస్ఐ నాగరాజు సిఐ దస్తగిరి బాబులు హత్యగావించబడ్డ స్థలాన్ని పరిశీలించారు. నర్సోజీ అయ్యలూరు మెట్టలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పనిచేస్తున్నారు. అయ్యలూరు నుంచి పెద్ద కొట్టాలకు వస్తుండగా దారికాచి దుండగులు హత్యచేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య.. పరీక్షలు వాయిదా

: సెప్టెంబరు 21వ తేదికి వాయిదా

కర్నూలు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ జోన్ పరిధిలో (సెప్టెంబర్ 4వ తేది) కర్నూల్ ఏపీఎస్పీ 2వ బెటాలియన్ లో సోమవారం జరగాల్సిన..

2లో

నా కుమారుడు చంపుతానని బెదిరింపులు..!

- పోలీస్ స్పందన 85 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరణ

నంద్యాల క్రైం,సెప్టెంబరు 4, ప్రభాతవార్తః

ఉమ్మడి కుటుంబానికి సంబంధించి 1.50 ఎకరాల భూమి ఉంది నేను కూలీ పనుల నిమిత్తం బెంగుళూరుకు వలస వెళ్లి తిరిగి వచ్చేసరికి నా రెండవ కుమారు పూల లక్ష్మన్న నాకు తెలియకుండా మొత్తం భూమిని అమ్మాడు. ఏవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని మము ్మలను చంపుతానని మా కుమారుడు పూల లక్ష్మన్న బెదిరింపులకు గురిచేస్తున్నాడని మా భూమిని అన్యాయంగా కొనిన నల్లగట్ల భాస్కర్‌రెడ్డి, పూల లక్ష్మన్నలపై చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయండి అంటూ బత్తలూరు గ్రామానికిచెందిన పూల సుబ్బయ్య ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి అధ్వర్యంలో పోలీస్ స్పందన

కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి 85 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారుల సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. అధికారులతో స్వయంగా మాట్లాడి చట్టపరిధిలోని ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ అదేశించారు. కాంట్రాక్టు పద్దతిలో రెవిన్యూ విభాగంలో వెటర్నరీ హెల్త్ విభాగంలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి ఐదు మంది నుండి రూ.10 లక్షలు తీసుకొని కర్నూలుకు చెందిన మూర్తి మోసం చేశారని అహోబిలానికి చెందిన ఎం సునీత జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. డోన్‌కు చెందిన పవన్ కమలేష్, చెపంత్‌లాల్ అను వ్యక్తులకు రూ.5 లక్షలు అప్పుగా ఇచ్చాను కొద్దిరోజుల నుండి బాగానే వడ్డీ ఇచ్చారు. తరువాత అసలు డబ్బులు అడగ్గా అక్కడి నుండి పారిపోయారు. తరువాత వచ్చి మీ అప్పుకు బదులుగా మీషాపులో పనిచేసి అప్పు కడతామనగా మేం నమ్మి షాపులోని స్టాక్ అప ్పగించగా వారు దానితో పరార్ అయ్యారు. పట్టణానికిచెందిన ఎస్ నాజీమా జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2లో

శిథిలావస్థకు చేరుకున్న.. బ్రిడ్జిలకు మరమత్తులు చేయండి

ఆదోని,సెప్టెంబరు 4,ప్రభాతవార్త

పట్టణంలో ఉన్న రెండు పాత,కొత్త బ్రిడ్జిలకు మరమత్తులు చేయాలని జనసేన నాయకులు ఎం తాహెర్‌వలి, రేణువర్మ, పులిరాజులు అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో శ్రీనివాసభవన్ నుండి తిమ్మారెడ్డి పాతబస్టాండ్ వరకు ఉన్న పాత బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకుందన్నారు. అలాగే ప్రహారీగోడ కూడా కూలిపోతున్న పరిస్థితి ఉందన్నారు. ఎప్పటికప్పుడు దాన్ని మరమత్తులు చేయడంలో అధికారులు చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. కాలినడకన నడిచే ప్రజల కోసం ఆకాశనిచ్చెన వంతెన ప్రహారీగోడ లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రజలకు ప్రమాదాలు జరుగకముందే ముందస్తు చర్యల్లో భాగంగా మరమత్తులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కొత్త బ్రిడ్జి రెడ్‌చిల్లీ రెస్టారెంట్ సమీపంలో బస్సులు భారీ వాహనాలు మలుపు తిరగడానికి తీవ్ర ఇబ్బంది పడుతున్నాయని ఆ సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్,ప్రకాష్,అయ్యప్ప,వెంకటేష్,రాము,వలి,వీరేష్,మహేంద్ర,కిషోర్,ఆకాష్ తదితరులున్నారు.

తేళ్ల పండుగకు పోటెత్తిన జనం..!

- శ్రీ కొండల రాయుడుకు విశేషంగా పూజలు - తేళ్లతోనే నైవేద్యం

కోడుమూరు,సెప్టెంబర్ 4, ప్రభాతవార్త ః కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణ శివారులో కొండపైన వెలసిన శ్రీ కొండల రాయుడు సన్నిధి దగ్గర సోమవారం సాయంత్రం జరిగిన తేళ్ల పండుగకు జనం పోటేత్తారు. శ్రావణమాసోత్స వాలల్లో భాగంగా మూడవ సోమవారం నాడు జరిగిన తేళ్ల పండుగకు కోడుమూరుకు దగ్గరలోని ఆయా గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి శ్రీ కొండల రాయు డును దర్శించికొని విశేషంగా పూజలు గావించారు. ఇక్కడకు వచ్చే ప్రజలంతా శ్రీ స్వామిని దర్శించుకునేందుకు ముందుగా కొండపైన రాళ్ల కింద

ఉన్న తేళ్లను తీసుకువచ్చి వాటినే స్వామికి నైవేద్యంగా ఉంచి అక్కడ ఉన్న పూజారితో పూజలు చేయించారు. ఈ పండుగ మాసంలో ఇక్కడ లభించే తేళ్లను పట్టుకున్నా .. కొరికినా... విషయం ఉండదు. అదే ఇక్కడ ఈ స్వామి దగ్గర ఉన్న మహిమ అని ఇక్కడి భక్తులకు అపారమైన నమ్మకం. ఇలా తేళ్లతో స్వామికి పూజలు చేస్తే కోరుకున్న కోరికలు ఫలిస్తాయని నమ్మకంగా ఎంతో కాలం నుంచి శ్రీ స్వామిని కొలుస్తున్నారు. అందుకే ఈ ఏడాది కూడా పెద్ద ఎత్తున చిన్నారుల నుంచి మహిళలు,పెద్దవాళ్లకు సైత ం అంతా కొండపైన తేళ్ల కోసం వెతుకోవడం ఆ తరువాత వెంటనే వాటిని చేతులతో పట్టుకొని స్వామి సన్నిధి దగ్గర తీసుకొచ్చి పూజలు గావించేందుకు ప్రజలు పోటీ పడ్డారు. కొండపైన తేళ్ల కోసం వెతుకుల్లాడే వారంతా తేళ్లను పట్టుకొని వాటితో చేతులపైన, మొఖంపైన, నెత్తిన వేసుకొని ఎంతో సరదాలు కూడా చేసుకోవడం ఇక్కడ అలవాటుగా మారింది. ఈ కొండపైన వెలసిన శ్రీ కొండల రాయుడు స్వామి దగ్గర ఉన్న మహిమ ఉండటం వల్లే ఇక్కడ ఎంతో కాలం నుంచి తేళ్ల పండగకు ఒక విశిష్టత మైన స్థానంను పొందిందని ఇక్కడ వారు చెప్పుకోవడం వల్ల చరిత్రను చాటుతోందని ఇక్కడి జనం వాదన. ఈ పండుగను ప్రతి ఏటా ఘనంగా నిర్వహించేందుకు పట్టణంలోని ఆలయ ధర్మకర్త ఎన్.రామోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు ఎప్పటిల్లాగే ఈ ఏడాది కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. శ్రీ స్వామిని దర్శించుకునేందుకు వచ్చే ప్రజలకు తాగు నీటి సౌకర్యాలను కూడా కల్పించారు. ఏది ఎమైన ఈ ఏడాది కూడా కోడుమూరులో జరిగిన తేళ్ల పండుగకు జనం భారీగా తరలి వచ్చి స్వామికి ప్రత్యేక పూజలు గావించుకున్నారు.

సెప్టెంబర్ 25 లోపు ఓటర్ల జాబితా సవరణలు చేపట్టండి

: రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష

కర్నూలు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త : సెప్టెంబర్ 25 లోపు ఓటర్ల జాబితాకి సంబంధించిన అన్ని మార్పులు, చేర్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అదేశించారు. సోమవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ సెప్టెంబర్ 25 లోపు ఓటర్ల జాబితాకి సంబంధించిన అన్ని మార్పులు, చేర్పులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అదేశించారు. పెండింగ్ లో ఉన్న ఇంటింటి సర్వే, జంక్ క్యారెక్టర్స్‌ను సవరించి పరిష్కరించే వాటికి సంబంధించి కొన్ని జిల్లాల్లో ఇంకా పెండింగ్ లో ఉన్నాయని వాటిని పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. 06.01.2022 నుండి 31.03.2023 వరకు ఓట్లను తొలగించిన వాటికి సంబంధించిన రీవెరిఫికేషన్ సెప్టెంబర్ 7వ తేది నాటికి పూర్తి చేయాలని అన్నారు. రేషనలైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన పనులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని అన్నారు. వర్క్‌షాప్ సెప్టెంబర్ 15వ తేదీన విజయవాడలో ఎన్నికల సంఘం నిర్వహిస్తుందని, అందుకు గాను కలెక్టర్ ఒక సీనియర్ అధికారిని సూపర్‌వైజర్‌గా నియమించడం తో పాటు సంబంధిత సమావేశానికి కలెక్టర్లు,

సూపర్‌వైజర్‌లు తప్పకుండా హాజరు కావాలన్నారు. క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాలను అప్‌లోడ్ చేయడంలో మరియు ప్రతివారం నిర్వహిస్తున్న రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశాల మినిట్స్ అప్లోడ్ చేయడంలో పురోగతి సాధిస్తున్నారని తెలిపారు. కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఇన్చార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మున్సిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావు, ఈఆర్ఓ మల్లికార్జునుడు, ఎన్నికల సూపరినీటెండెంట్ మురళి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో.. రాష్ట్ర చీఫ్ సెక్రటరీ

- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సిఎస్
- సిఎస్‌ను ఆశీర్వదించిన పీఠాధిపతి

మంత్రాలయం,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై రాష్ట్ర సిఎస్(చీఫ్ సెక్రటరీ) జవహర్‌రెడ్డికుటుంబ సమేతంగా సోమవారం మంత్రాలయం విచ్చేశారు.వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలి కారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు.వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘ వేంద్రస్వామి మొమెంటో,ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వ దించారు. వీరివెంట ఎంపి కృష్ణకాంత్,ఎసబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్,తహశీల్దార్ చంద్రశేఖర్,శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు,వెంకటేష్‌జోషి,అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి,విఆర్ఓ భీమన్నగౌడ్ తదితరులు ఉన్నారు.

మరీ.. ఇంత మోసమా..!

: టిడిపి ఇన్‌చార్జిపై వైకాపా నేతల ధ్వజం
: 300ఎకరాలు సొంతంగా కొని పంపిణీచేస్తావా
: ఇంత మోసం చేయడానికి డోన్ ప్రజలే దొరికారా?
: మొదట మీ పేరుతో విక్రయం చేయ్ చాలు నమ్ముతాం...
: డోన్ ప్రజలపైపే ప్రమాణం అంటూ మరో ఛీటింగ్
: మంత్రి చేస్తున్న అభివృద్ధిపై ఎందుకు మీకంత ఈర్ష్య
: తప్పుడు ప్రచారంకోసం మరీ ఇంత దిగజారిపోతారా..?

• వివరాలు 2లో

క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

కర్నూలు న్యూసిటి,సెప్టెంబరు 4, ప్రభాతవార్తః

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా క్రీడలకు ప్రాధాన్యత ఇవా ్వలని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టిజి భరత్ అన్నారు. నగరం లోని ఎస్ ఎల్ ఎన్ గార్డెన్స్‌లో నిర్వహించిన 11వ నేషనల్ లెవల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిషి-2023 పోటీల ముగింపు కార్య క్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఓవర్ అల్ ఛాంపియన్‌షిప్‌గా మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ జట్టు నిలువగా రెండవ స్థానంలో కర్నాటక జట్టు నిలిచింది. విజేతలకు టీజి భరత్ చేతుల మీదుగా ట్రోఫీలు అందిం చారు. అనంతరం టీజి భరత్ మాట్లాడుతూ మన దేశంలో క్రీడలక ప్రాధాన్యం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామని చెబుతున్నప్పటికి చేసింది ఏమి లేదన్నారు. బడ్జెట్ కేటాయింపులు ఉండవని మౌలిక సదుపాయాలు కూడ కల్పించలేక పోతున్నారని విమర్శించారు. క్రీడల విషయంలో ఇతర దేశాలతో పోలీస్తే మనం సిగ్గుపడాల్సి న పరిస్థితి నెలకొందన్నారు. తమ టిజివి గ్రూపుల నుండి క్రీడలకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. చాల అసోసియేషన్లు ఉన్నప్పటికి క్రీడల నిర్వహణలో వీరు మాత్రం ప్రత్యే క గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. ఇండియన్ టీం కోచ్ కీర్తన్ నేషనళ్ బాడీ ప్రసిడెంట్ ప్రేమ్, స్టేట్ బాడీ మెంబర్స్ హరి కిషన్, మహాబూబ్, గోపీ, నిర్వహకులు జగదీష్ క్రీడాకారులు పాల్గొన్నారు.

మరీ.. ఇంత మోసమా..!

డోన్, సెప్టెంబరు 4, ప్రభాతవార్త

డోన్ తెలుగుదేశంపార్టీ నేతలు రోజురోజుకు దిగజారిపోయి తప్పుడు, మోసపూరితమైన ప్రకటనలను చేస్తున్నారని వైకాపా నేతలు ద్వజమెత్తారు. ఏ విదంగానైనా ప్రజలను మోసం చేయాలన్నదానిపైనే వారి రోజువారి దినచర్య ఉంటుందని ఎద్దేవాచేసారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడును మొదటుకుని నియోజకవర్గ ఇన్‌చార్జిలవరకుకూడా అదే ధోరణిని అవలంభిస్తూ పచ్చి అబద్దాలను ప్రజలముందు చెప్తూ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 300 ఎకరాలను సొంతంగా కొని ప్రతి బియ్యం కార్డుదారునికి పంచుతానంటూ టిడిపి ఇన్‌చార్జి చేస్తున్న తప్పుడు ప్రచారానికి వైకాపా నేతలు చాలెంజ్ చేసారు. ఎన్నికలకు ముందే పంచమని కూడా తాము కోరడం లేదని కేవలం 300 ఎకరాలను ఇన్‌చార్జి పేరుతో కొని రిజిస్ట్రేషన్ చేసుకుని పత్రాలను చూపిస్తూ ఇదిగో నా ఆస్థి ఒక్కొకార్డు దారునికి సెంటున్నర పంచే ఆస్థి ఇదేనని చెప్పాలని వైకాపా నేతలు చాలెంజ్ చేసారు. రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజారెడ్డి స్వగృహంలో సోమవారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలటో ఎపి మీట్ కార్పోరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ రామచంద్రుడు, సోషియల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ టిఇ దినేష్‌గౌడ్, విసి సెల్ నంద్యాల జిల్లా అద్యక్షులు పోస్ట్ ప్రసాద్, పార్టీ నాయకులు ఆర్‌యి రాజవర్దన్, శీలం భాస్కర్‌నాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు రమణ తదితరులు టిడిపి ఇన్‌చార్జి చేసిన విమర్శలను తిప్పికొట్టారు. ఏనాడైనా పేదలకు సెంటు ఆస్థిని ఉచితంగా పంచిన దాఖలాలు ఉన్నాయా అంటూ టిడిపి ఇన్‌చార్జిని ప్రశ్నించారు. ఏ రాజకీయ పార్టీ నీడనవున్నా ఆ పార్టీలో వేరు కుంపట్లను రగిలించి తన పబ్బం గడుపుకోవడం వీరికి అలవాటన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో డోన్‌లో జరిగిన అన్ని కాలనీల అభివృద్ధిని తానే చేసేనట్లుగా ప్రచారం చేసుకుంటున్న టిడిపి ఇన్‌చార్జికి ఏమైనా ఇంకితజ్ఞానం ఉందాయని అన్నారు. టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అప్పటి ఎంఎల్‌ఏలు కెయి క్రిష్ణమూర్తి, కోట్ల సుజాతమ్మల నేతృత్వంలో జరిగిన కాలనీలను కూడా తానే నిర్మించాడని చెప్పుకుంటుంటే ఇక కోట్ల, కెయిలు ఏమీ చేయలేని దద్దమ్మలని ప్రజలు అర్థం చేసుకోవాలయని అన్నారు. నానాక గందరగోళం సృష్టించి కోట్ల, కెయిలు ఓడిపోవడంతోపాటు డోన్ నియోజకవర్గంను వదిలిపోవడంలో కీలకపాత్ర పోషించే ఇన్‌చార్జి తన తప్పులను తెలుసుకోకుండా మాట్లాడ్డం అవివేకమన్నారు. మాట్లాడే పద్దతిని మార్చుకోవాలని హితవు చెప్పారు. తాము ఒక్కటే చాలెంజ్ చేస్తున్నామని నిజంగా పేదలకు ఇంటిస్థలాలు ఇవ్వాలన్న ఏమాత్రం చిత్తశుద్ది, మాటలో కొంచెమైనా నిజాయితీ ఉంటే తక్షణమే డోన్ పట్టణంలోని 10వేలమంది బియ్యం కార్డుదారులకు పంపిణీచేసేందుకు సరిపడ 300 ఎకరాల భూమిని కొనుగోలు చేసి నీపేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే దమ్మున్న లీడర్‌గా మనగలుగుతావని లేనిపక్షంలో మోసగాళ్ళుగా డోన్ చరిత్రలో శాశ్వితంగా నిల్చిపోతావని తమ చాలెంజ్‌ను స్వీకరించాలని వారు కోరారు, కార్యక్రమంలో వైకాపా నాయకులు సతీష్, మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నపాటి వర్షానికే నీటికుంటలా రహదారి

గోనెగండ్ల సెప్టెంబరు 4 ప్రభాతవార్త:

మండల కే ంద్రమైన గోనెగండ్లలోని వైఎస్ఆర్ సర్కిల్ సమీపంలో ఎమ్మిగనూరు కర్నూలు ప్రధాన రహదారి పై సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి నీరు నిలిచి చిన్న నీటి కుంటను తలపిస్తుంది.వైఎస్ఆర్ సర్కిల్ ఎదుట చిన్నపటి వర్షం కురిసిన ప్రధాన రహదారిపై చిన్న నీటి కుంటల నీరు నిల్చిపోతాయి.ప్రధాన రహదారిపై ఇటువైపు,అటువైపు వాహనాలు తీరుగే సామయంలో రోడ్డు పక్కన నడిచే పదచారులపై బురద నీళ్లు పడడంతో చాల ఇబ్బందులకు గురైతున్నారు.అలాగే రోడ్డు ఇరువైపుల డ్రైనేజి సౌకర్యం లేక పోవడంతో వర్షపు నీరు నిలిచి రద్దీగా ఉండే ప్రధాన రహదారిపై నడిచే ప్రజలకు రాక పోకలకు ఇబ్బందిగా మారింది.ఇప్పటికైన అధికారులు స్పందించి రహదారిపై నీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

హమ్మయ్య..వర్షం కురిసింది..

(తరువాయి) చినుకు కోసం పడిగాపులు కాస్తున్న రైతులకు వర్షాలు కురుస్తుండడంతో కాస్తా ఉపశమనం కలుగుతోంది.. శనివారం రాత్రి, ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు రైతులు ఫిదా అవుతున్నారు.. ముఖ్యంగా రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో జల వనరులకు ముఖ్య సాధనాలైన చెరువులకు నీరు చేరుతోంది..సోమవారం కూడా వానలు కురుస్తూనే ఉన్నాయి.. బుధవారం వరకు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణం శాఖ చెబుతోంది.. జూలై తరువాత వ్యవసాయ శాఖ ఆదోని సబ్ డివిజన్‌లో వాన చుక్క పడలేదు.. ఆగస్టు నెలంతా వానలు పడక పోగా వేసవిని తలపించే రీతిలో ఎండలు మండిపోయాయి.. దీంతో ఖరీఫ్ సాగు ఒట్టిపోయింది.. సాధారణంగా ఈ సబ్ డివిజన్‌లో ఖరీఫ్ సీజన్‌లో అన్ని రకాల పంటలు వేసేవారు.. అంతేకాక సుమారు పది వేలకు పైగా హెక్టార్లులో సాగు చేస్తారు.. జూలై నెలలో కురిసిన కొద్దిపాటి వర్షాలతో కొందరు రైతులు పైర్లను విత్తినప్పటికి అవి తొలినాళ్లలోనే దెబ్బతిన్నాయి.. అయితే సాగునీటి వసతి ఉన్న పొలాలల్లోనే ఇన్నాళ్లు పైర్లు పచ్చలు కనిపించాయి.. ఈ పరిస్థితుల్లో శనివారం రాత్రి నుంచి కురిసిన వర్షం రైతులకు జీవం పోసినట్టైయింది..ఈ రెండు రోజులు పాటు కురిసిన వర్షాలకు అక్కడక్కడ ఉన్న కుంటలు, చెరువులల్లోకి నీరు చేరుతోంది.. అయితే సోమవారాని నీటి సరఫరా నిలిచిపోయింది..ముఖ్యంగా కంది, పెసర, ఉల్లి, మినుమ, పంటలకు ఈ వర్షాలు జీవాన్నిచ్చాయి.. ఇలాగే వర్షాలు కురిసి కుంటలు, చెరువులు పూర్తిస్థాయిలో నిండినట్టైయితే తమ పంటలకు ఎలాంటి ఢోకా ఉండదని రైతులు సంతోషాన్ని వెలుబుచ్చుతున్నారు..ఏది ఏమైన తమ పంటలు పొలాల్లోని జీవచ్చావంగా పడి ఉంటాయని భావించిన రైతన్నలకు కురుస్తున్న వానలు మరోమారు పునర్జీవం తెప్పిస్తున్నాయి.. వరుణుడు రైతులను ఇలాగే కరుణిస్తే వేసిన పంటలు చేతికొస్తాని రైతులు ఆశపడుతున్నారు..

ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు వాయిదా

(తరువాయి) ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలను భారీ వర్షం కారణంగా కర్నూల్ రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ వాయిదా వేశారు. ఈ విషయాన్ని ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. కర్నూల్ పట్టణంలో భారీ వర్షం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు కర్నూల్ రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 4వ తేది సోమవారం జరగాల్సినదేహదారుఢ్య పరీక్షల్ని 2023 సెప్టెంబరు 21వ తేదికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీ దేహదారుఢ్య పరీక్షలకు రావలసిన ఎస్సై అభ్యర్థులు సెప్టెంబర్ 21 తేదీన రావాల్సిందిగా కర్నూల్ రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

నా కుమారుడు చంపుతానని బెదిరింపులు..!

(తరువాయి) చట్టపరిధిలోని ఫిర్యాదులను తక్షణమే న్యాయ పరిష్కారంచేస్తామని ఎస్పీ భరోసా కల్పించారు. పోలీస్ స్పందన ఫిర్యాదుల గురించి మరింత సమాచారం తెలుసుకునేందుకు సెంట్రల్ కంప్లైంట్ సెల్ నుండి తెలుసుకోవచ్చని తెలిపారు దూర ప్రాంతాల నుండి ఫిర్యాదులతో వచ్చువారు. జిల్లా పోలీస్ కార్యాలయం నుండి కాకుండా నేరుగా వాట్సప్ ద్వారా చేయవచ్చన్నారు. స్పందన కార్య క్రమం వచ్చువారికి ఓంకార దేవస్థానం వారు భోజనాలు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో డిఎస్పీ మహేశ్వరిరెడ్డి, స్పెషల్ బ్రాంచి డిఎస్పీ జెవి సంతోష్, ఎస్ఐ హరినాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈనెల 7లోపు ఓట్ల పునఃపరిశీలన పూర్తిచేయాలి

- జిల్లా కలెక్టరు

నంద్యాల,సెప్టెంబరు 4, ప్రభాతవార్తఃఓటర్ల జాబితాలో తొలగించిన ఓట్లకు సంబంధించి పునఃపరిశీలన ఈనెల 7లోపు పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా ఎన్నికల అధికారులకు సూచించారు. సోమవారం విడియోకాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ప్రధాన అధికారి పేర్కొన్నారు. జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సమూన్ డిఆర్వో పుల్లయ్యలు పాల్గొన్నారు. ఈసందర ర్భంగా జిల్లా కలెక్టరు మాట్లడుతూ 2022 జనవరి 6 నుంచి 2023 మార్చి 31 వరకు తొలగించిన ఓట్లకు సంబంధించి పునఃపరిశీలన పూర్తిచేయాలన్నారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించి పెండింగ్ పనులు లేకుండా చూసుకోవాలన్నారు. ఎఫ్ఎల్‌సి వర్కుషాపు సెప్టెంబరు 15వ తేది విజయవాడలో ఎన్నికల సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్నామని అందుకు గాను సీనియర్ అధికారిని ఎఫ్ఎల్‌సి సూపర్‌వైజర్‌గా నియమించడంతో సమావేశానికి ఎఫ్ఎల్‌సి సూపర్‌వైజర్లు తప్పక హాజరుకావాలన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి చేర్పులు,మార్పులు కొత్తగా నమోదు అయిన ఓటర్ల వివరాలన్నింటిని ఈనెల 25లోపు పూర్తిచేయాలని అదేశించారు. సమావేశంలో సెక్టోరియల్ అధికారులు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన ఫాహ్మీద బీ

మద్దికెర,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : మండల కేంద్రమైన మద్దికెరలో ఉన్న ఏపి మోడల్ స్కూల్ నందు టీజీటీ సోషల్ ఉపాధ్యాయులు ఫాహ్మీద బీ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైనట్లు ఎంఈఓ రంగస్వామి,ప్రిన్సిపల్ సవితలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్,ప్రాసెస్‌లో ప్రతిభ కనబరిచినందుకు ఎన్ఎంఎంఎస్ సెలక్షన్ కమిటీ వారు మా యొక్క స్కూల్ నుండి ఎంపిక చేయడం ఎంతో సంతోషకరమన్నారు. రాబోయే కాలంలో అన్ని రంగాలలో పాఠశాలకు మొదటిపేరు తీసుకురావడమే మా కర్తవ్యం అని తెలిపారు. ఫాహ్మీద బీ ఎంపికపై పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించాలి-సిపిఎం

- నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి...

వెల్దుర్తి,సెప్టెంబర్4,ప్రభాతవార్త : ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించాలని సిపిఎం జిల్లా నాయకులు నగేష్ అన్నారు.సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు మండల కేంద్రమైన వెల్దుర్తి పాతబస్టాండ్‌లో సోమవారం కార్మిక సంఘం నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల నిత్యవసరవస్తువుల ధరలు,పెట్రోల్,డీజిల్,గ్యాస్,విద్యుత్ ధరలు పెరిగి సామాన్య,మధ్యతరగతి,నిరుపేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయన్నారు.దేశవ్యాప్తంగా 33 శాతం ఉపాధి అవకాశాలు లేక నిరుద్యోగ యువత రోడ్డున పడుతున్నారన్నారు.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.కరువ వల్ల అప్పుల్లో కూరుకుపోయిన మిర్చి రైతులు ఆదుకోవాలన్నారు.అనంతరం మండల తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా చేరుకొని తహశీల్దార్ శివరాముడుకు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు రాజు,రాముడు,మారెన్న,బద్రి,నత్యం,దేవరాజు,వెంకటరాముడు,అనిల్,సంజీవ,మద్దయ్య,బాష,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

కొత్తపల్లి,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: వర్షాలు లేక విధ్యుత్ కోతతో తీవ్రంగా నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకునేందుకు కొత్తపల్లి మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలని సి.పి.యం.నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాలతో ధరలు ఆకాశాన్ని అంటాయని, విధ్యుత్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వం ఏడుసార్లు పెంచిందని, కోతలతో రైతులను నట్టేముంచిందని, జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించారని వారు విమర్శించారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్.దాసు, ఏసన్న, దేవకుమార్,జంగా తిరుపాలు, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వెటర్లను పంపిణీ చేసిన యాగంటి ఆలయ చైర్మన్

బనగానపల్లె,సెప్టెంబర్4,ప్రభాతవార్త:

బనగానపల్లె మండల పరిధిలోని మీరాపురం గ్రామ ప్రాథమిక పాఠశాల నందు 101 మంది విద్యార్థులకు యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి స్వెటర్లను పంపిణీ చేశారు.ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి ఆయన సతీమణి తోట కుమారి జ్ఞాపకార్థం స్వెటర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తోట బుచ్చిరెడ్డి మాట్లాడుతూ తన భార్య తోట కుమారి జ్ఞాపకార్థం ఆరాధన కార్యక్రమం నిర్వహించడంతోపాటు సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తామని అందులో భాగంగానే విద్యార్థులకు స్వెటర్లను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తోట బుచ్చిరెడ్డి,తనయుడు మల్లికార్జునరెడ్డి వారి కుటుంబ సభ్యులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు అవకతవకలపై విచారణ జరపాలి

ఆదోని రూరల్,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : ఆదోని డివిజన్‌లో ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనుల అవకతవకలపై విచారణ జరపాలని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఢణాపురం ఉదయ్,డివిజన్ అధ్యక్షుడు సురేష్‌లు అన్నారు. సోమవారం డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏఓకి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాడు-నేడు పనులలో నాణ్యమైన మెటీరియల్స్ తీసుకోకుండ పనికిరాని మెటీరియల్స్ తీసుకుని కట్టడాలు కట్టడం ఎంతవరకు న్యాయమన్నారు. ప్రభుత్వం కోట్లు ఖర్చు పెడుతుంటే హెచ్ఎం,ఇంజనీర్లు,కాంట్రాక్టర్లు నాణ్యమైన మెటీరియల్స్ కట్టకుండ దోచుకుతింటున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే విచారణ జరిపి భాద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పెద్దకడుబూరు మండలం కంబలదిన్నె గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యలు తీర్చి మెనూ ప్రకారం అన్నంపెట్టాలని మెనూ పాటించని వంట ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలన్నారు.

పత్తికొండలో రైతు బజారును ప్రారంభించిన అధికారుల పై చర్యలు తీసుకోవాలి

పత్తికొండ,సెప్టెంబర్4,ప్రభాతవార్త: పత్తికొండ పట్టణంలో ఉన్న రైతుబజారును ప్రారంభించని అధికారుల పై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం నాయకులు తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు సిద్దయ్య గౌడ్,పుచ్చకాలమాడ రాములు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో రైతుబజారు నిర్మించి మూడు సంవత్సరాలు అవుతున్నా దానిని ప్రారంభించడంలో అధికారులు ఘోరంగా విఫలం చెందారని వారు ఆరోపించారు.ఈ రైతుబజారును రూ.70లక్షలతో నిర్మించారని కాని దానిని మూడు సంవత్సరాలు అవుతున్నా ప్రారంభించడంలో ప్రభుత్వం,ప్రభుత్వాధికారులు విఫలం చెందారన్నారు.ఈ ప్రభుత్వం ప్రజా ధనాన్ని వృథా చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు.రైతుబజారుకు సూపర్‌వైజర్ మరియు వాచ్‌మెన్ నియమించినప్పటికి రైతుబజారును ప్రారంభించలేకపోతున్నరన్నారు.రైతుబజారును ప్రారంభించకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మధు,రమేష్,రంగరాజ్,ప్రతాప్,శ్రీనివాసులు,లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

కోతిరాళ్ల ఉపసర్పంచ్‌గా నాగరాజు ఏకగ్రీవ ఎన్నిక

పత్తికొండ,సెప్టెంబర్4,ప్రభాతవార్త: పత్తికొండ మండలంలోని కోతిరాళ్ల గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్‌గా ఆ గ్రామ పంచాయతీ మజరా గ్రామమైన కనకదిన్నె గ్రామానికి చెందిన ఉప్పర నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సూర్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ వార్డుమెంబర్లు నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు తీర్మానం చేశారని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునిస్వామి, సర్పంచ్ ఆంజనేయ,గ్రామపెద్దలు గొల్ల రామాంజనేయులు,పెద్ద గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.

కరెంటు పోల్‌ను నిలబెట్టిన అధికారులు

- ప్రభాతవార్తకు స్పందన

నంద్యాల హాస్పటల్,సెప్టెంబరు 4, ప్రభాతవార్తఃనంద్యాల పట్టణంలోని నందమూరినగర్‌లో ఒక లారీ డ్రైవర్‌నిర్లక్ష్యం వల్ల విద్యుత్ స్థంభాన్ని ఢికొట్టారు. దీంతో రెండు వారాలుగా విద్యుత్‌లేక ఇబ్బందులు పడుతున్నారని ప్రభాతవార్త అధికారుల దష్టికి తెచ్చింది. వార్తప్రతికలో కథనం ప్రచరించడంతో ఒక్కసారిగా అధికారుల్లో హడావిడి మొదలై పడగొట్టిన స్థంభం స్థానంలో నూతనంగా ఓ స్థంభాన్ని నిలబెట్టారు. మెయిన్‌రోడ్డు పక్కనే ఉండడంతో లారీ ఢీకొట్టినప్పుడు ఏవరు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది కూతవేటు దూరంలో కరెంటు అఫీసు ఉన్నప్పటికి విద్యుత్ అధికారులుపట్టించుకున్న పాపాన పోలేదు. విద్యుత్ కనెక్షన్లు అన్ని తెగిపోయి నందమూరినగర్, వైయస్ నగర్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో వార్తలో కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించి విద్యుత్‌పోల్ వేయడంతో నందమూరినగర్, వైయస్ నగర్ ప్రజలు అధికారులకు వార్త ప్రచురించిన ప్రభాతవార్తకు ధన్యవాదాలు తెలిపారు.

టిటిడి పాలక మండలి సభ్యుడికి ఘనసన్మానం

మంత్రాలయం,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: టిటిడి పాలక మండలి సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన సీతారామిరెడ్డిని మాలపల్లి గ్రామ వైసిపి నాయకులు ఘనంగా సన్మానించారు.మాజీ జడ్‌పిటిసి లక్ష్మయ్య ఆధ్వర్యంలో సీతారామిరెడ్డికి దుశ్శాలువా,పూలమాల వేసి సత్కరించారు.రాబోయే కాలంలో మరిన్ని పదవులు అలంకరించాలని వారు ఆకాక్షించారు.మీ వెంటే మేము ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తిమ్మేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలి

పత్తికొండ,సెప్టెంబర్4,ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలని పత్తికొండలో కాంగ్రెస్ కమిటీ సభ్యులకు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రాన్ని సోమవారం సమర్పించారు.హైదరాబాద్‌లో జరిగే బహిరంగసభలో కాం గ్రెస్ పార్టీకి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ తెలియజేయాలని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు ఈశ్వరయ్య,మనోహర్,రాముడు,తాగూర్‌లు కాంగ్రెస్‌పార్టీ మైనార్టీ నాయకుడు మహమ్మద్ షబ్బీర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో జరిగే సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులకు ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని వారు కోరారు.ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం ఎంతో మంది పోరాటం చేశారని ప్రతిపక్ష పార్టీ నాయకులు మౌనంగా ఉండడం వల్ల ఎస్సీ వర్గీకరణ అంశాన్ని చర్చించే వారు ఒక్కరు కూడా లేరని వారన్నారు.బీజేపీ మతాలు,కులాల మధ్య చిచ్చులు పెడుతున్నారు తప్ప న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్నా పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.

జాతీయ జెండాను తీరని అవమానం?

నంద్యాల టెక్కె,సెప్టెంబరు 4, ప్రభాతవార్తఃనంద్యాల జిల్లా కేంద్రమైనప్పటికి అధికారులు అలసత్వంతో వ్యవహారించడం విశేషం.జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ ఎంతో కష్టపడి పనిచేస్తు అధికారులను కూడ ఉరుకులు పెడుతూ జిల్లాను ప్రగతిపధం వైపు పయనించేందుకు కృషిచేస్తుంటే కొంత మంది అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు అనడానికి నిదర్శనం ఈసంఘటన. మున్సిపల్ కార్యాలయంలో గత నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర ర్భంగా జెండాను అవిష్కరించేందుకు జెండాను కట్టి అలాగే ఉంచారు. కనీసం ఎగరవేయడానికి కూడ సమయం లేక కట్టిన జెండా కట్టినట్లే ఉంది. 20 రోజులు కావస్తున్నప్పటికి జెండాను తీసివేయక, ఎగరవేయక అలాగే స్థంభానికి కట్టి ఎగరవేసేందుకు సిద్దంగా ఉన్న జెండాను అలాగే ఉంచారు. రోజుకు వందల మంది ఈకార్యాలయిని పనుల నిమిత్తం వస్తుంటారు. ఈజెండాను చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. జాతీయ జెండాను అవమానించిన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైనా రాసిపోగుల ఎలీషమ్మ

ప్రాతకోట (పగిడ్యాల), సెప్టంబరు 4,ప్రభాతవార్త

పగిడ్యాల మండలం తూర్పు ప్రాతకోట మండల పరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న రాసిపోగుల.ఎలీషమ్మ ఎంపికైనట్లు మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ సోమవారం తెలిపారు. నంద్యాల జిల్లా సర్వోన్నతాధికారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన రాసిపోగుల ఎలీషమ్మకు సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా మంగళవారం అవార్డును ప్రధానం చేయడం జరుగుతుందనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు. తూర్పు ప్రాతకోట మండల పరిషత్ పాఠశాలలో ఎస్‌జీటిగా పనిచేస్తున్న రాసిపోగుల.ఎలీషమ్మ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు..

పరిమితిమించి ఆటోలో తరలిస్తే కఠినచర్యలు

- ఎస్ఐ నాగార్జున

పగిడ్యాల, సెప్టంబరు 4,ప్రభాతవార్త :

పరిమితికి మించి ఆటోలలో ప్రయాణికులను తరలిస్తే కఠినచర్యలు తప్పవని ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు. మండల కేంద్రమైన పగిడ్యాల ఆటోడ్రైవర్లకు సోమవారం ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌కు పిలిపించ ఎస్ఐ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ నాగార్జున మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ లైసెన్స్, ఆర్సి, ఇన్సూరెన్స్, పొల్యూషన్ దృవపత్రాలు తప్పనిసరిగ కలిగి వుండాలన్నారు. పగిడ్యాల మండలంలో రికార్డులు లేకుండా ఓవర్‌లోడ్‌తో ఆటోలను నడిపినట్లైతే చట్టప్రకార చర్యలు తప్పవని ఆటోడ్రైవర్లకు ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున హెచ్చరించారు.

సబ్సీడీ పరికరాలను సద్వినియోగం చేసుకోండి

మద్దికెర,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీ వ్యవసాయ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపిడి రాజకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూక్ష్మ సేద్యంలో భాగంగా 251మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 63మందికి పరికరాలు అందచేయడం జరిగిందన్నారు. స్ప్రింకర్లు, డ్రిప్పులు కావాల్సిన రైతులకు సబ్సీడీపై అందచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి రవికుమార్,హార్టికల్చర్ అధికారి దస్తగిరి, ఏఈఓ భోజరాజు,రైతుభరోసా సిబ్బంది జాకీర్,ఆనంద్,రాణి,కవిత తదితరులు పాల్గొన్నారు.

గృహసారథుల ఇన్సూరెన్స్‌లపై సమీక్ష సమావేశం

తుగ్గలి,సెప్టెంబరు 4,ప్రభాతవార్త :

మండల కేంద్రమైన తుగ్గలిలోని సచివాలయంలో గృహసారథుల సమీక్ష సమావేశాన్ని ఆ పార్టీ మండల కన్వినర్ జిట్టా నాగేశ్వరాదవ్,సచివాలయ మండల కన్వినర్ శభాష్‌పురం రాచపాట్టి హనుమంతుల సమక్షంలో నాయకులు,కార్యకర్తలకు సచివాలయ కన్వినర్లతో కలిసి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహసారథులకు ఇన్సూరెన్స్‌పై సచివాలయ కన్వినర్లకు పలు సూచనలు,సల

శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.5లక్షల విరాళం

బనగానపల్లెరూరల్,సెప్టెంబర్4,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి కర్నాటక,కోలార్ వాస్తవ్యులు జయమ్మ, చౌడప్ప దంపతులు అమ్మవారి ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయంగా రూ.5లక్షల నగదును ఆలయ ఈవో వివిఎల్ఎన్ రామానుజన్ ఆధ్వర్యంలో ఆలయ మాజీ చైర్మన్ పిఆర్ వెంకటేశ్వరరెడ్డి మరియు ఆలయ అర్చకుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా దాత చౌడప్ప దంపతులు మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయంగా ఈ విరాళాన్ని ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ మేరకు దాత దంపతులను ఈవో రామానుజన్ మరియు అర్చకులు ఆలయ మర్యాదలతో పూలమాలలతో శాలువకప్పి సత్కరించారు.అనంతరం అమ్మవారికి కుంకుమార్చనలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

తుగ్గలి ప్రతాప్‌రెడ్డి,ప్రహ్లాదరెడ్డి వర్ధంతి

తుగ్గలి,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : మండల కేంద్రమైన తుగ్గలిలో మాజీ సర్పంచ్ స్వర్గీయ ప్రతాప్‌రెడ్డి,ఉప్పర్లపల్లి సింగిల్‌విండో అధ్యక్షులు ప్రహ్లాదరెడ్డిల 3వ వర్ధంతి వేడుకలను వైసిపి సీనియర్ నాయకుడు శ్రీనివాసరెడ్డి,శేఖర్‌రెడ్డి, జిల్లా ఎగ్జిక్యుటివ్ మెంబర్ తుగ్గలి మోహన్‌రెడ్డిల స్వగృహం నందు వారి కుటుంబ సభ్యులతో పాటు మండలంలోని వైసిపి నాయకులతో కలిసి సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ తుగ్గలి ప్రతాపరెడ్డి,ప్రహ్లాదరెడ్డిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. తుగ్గలి ప్రతాపరెడ్డి,ప్రహ్లాదరెడ్డిలు పార్టీకి,ప్రజలకు చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. చనిపోయి మూడేళ్లు గడిచినా మరపురాని ప్రజానేతలుగా ప్రజల గుండెల్లో ఉండిపోయారని పలువురు వక్తలు కీర్తించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ జిట్టా నాగేష్,సచివాలయ కన్వినర్ హనుమంతు,జిల్లా వక్ఫ్‌బోర్డు సభ్యులు టిఎండి హుస్సేన్,వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి,పగడిరాయి జగన్నాథ్‌రెడ్డి,ఎర్రగుడి రామచంద్రారెడ్డి,రాతన మోహన్‌రెడ్డి,ఉమామహేశ్వర్‌రెడ్డి,కడమకుంట్ల అమర్‌నాథ్‌రెడ్డి, ఉప్పర్లపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి,రాంపల్లి నాగభూషణంరెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,జొన్నగిరి గుంత రఘు,మారెళ్ల సుధాకర్‌రెడ్డి, లింగన్న,గిరిగట్ల విష్ణువర్ధన్‌రెడ్డి,రాంపురం సర్పంచ్ కమల్‌భాష,గోవిందరాజులు,ఓబులేషు, హుస్సేన్ సాహెబ్, తుగ్గలి మాజీ సర్పంచ్ పురుషోత్తం,దేవరాజుతో పాటు పలువురు పాల్గొన్నారు.

మొక్కలకు ప్రాణవాయువు జీవామృతం - ఎఓ

పగిడ్యాల, సెప్టంబరు 4,ప్రభాతవార్త : ప్రకృతి వ్యవసాయంలో మొక్కలకు ప్రాణవాయువు జీవామృతమని మండల వ్యసాయశాఖాధికారి జ్యోతి కుమార్ అన్నారు. పగిడ్యాలలో సోమవారం జీవామృతం తయారు చేయు విధానం గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వివరించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయ అధికారి జ్యోతికుమార్, ఎంటీ అయ్యస్వామి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో మొక్కలకుజీవామృతం ప్రాణవాయువులాంటిదన్నారు. జీవామృతం ఫిచికారి చేయడంవల్ల చీడపీడలు దరిచేరవనీ దీనికితోడు బెట్టపరిస్థితులను తట్టుకుంటుందన్నారు. అదేవిధంగా మొక్క ఎదుగుదలకు జీవామృతం ఉపయోగపడుతుందన్నారు.ప్రతిరైతు కషాయాలు, ద్రవజీవామృతం తయారు చేసుకుని పెట్టుబడులు తగ్గడంతోపాటు అశించిన పంట దిగుబడి సాధించవచ్చన్నారు. రైతులు తమ ఇంటి ఆవరణంలో కిచెన్‌గార్డెన్స్ వేసుకొని ఆరోగ్యవంతంగా ఆహారపదార్థాలను పండించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రకృతివ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రూ.5లక్షల విరాళం

ప్రజలపై భారాలు వేయడంలో పోటీ పడుతున్న ప్రభుత్వాలు

దేవనకొండ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలేయడంలో పోటీ పడుతున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా కార్యక్రమాన్ని అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్,బి వీరశేఖర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా తాము అధికారంలోకి వస్తే వందరోజుల్లో ధరలు అరికడతామని పేదప్రజలపై భారాలు లేకుండ పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు తగ్గిస్తామని అంతర్జాతీయ మార్కెట్ కనుగుణంగా చమురు ధరలు ఉంటాయని పేర్కొన్న బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇబ్బడిముబ్బడిగా పేదలపై పెనుభారాలేస్తున్నాయన్నారు. అనంతరం వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సూరి,యూసుఫ్,రాయుడు,రాముడు,మహేంద్ర,సుంకన్న,కౌలుట్ల స్వామి, ఓంకార్,లక్ష్మిరెడ్డి,రాజశే ఖర్‌రెడ్డి, సుధాకర్,ఏలియా,లింగన్న,వీరేంద్ర, రామాంజనేయులు,ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

ఆలూరు,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఎం నాయకులు కెపి నారాయణస్వామి అన్నారు. సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్ రామాంజనేయులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పోటాపోటీగా ప్రజలపై భారాలు మోపుతూ నడ్డివిరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలపై మోపిన భారాలన్నింటిని వెంటనే తగ్గించాలని లేనియడల భవిష్యత్తులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సమాధి కడతామని హెచ్చరించారు. ఈరన్న,నాగరాజు,వీరేష్,విఠల్,గౌడ్,గోవర్ధన్,గిరిమూర్తిలు పాల్గొన్నారు.

పెరిగిన ధరలను తగ్గించాలి

ఆస్పరి,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : పెరిగిని నిత్యావసర వస్తువులు,గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలను ప్రభుత్వాలు తక్షణమే తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు హనుమంతు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల నాయకులు రంగస్వామి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహశీల్దార్ కుమారస్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువులు అధికంగా పెంచారన్నారు. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి ప్రజలపై మోపిన భారాలన్నింటిని వెంటనే తగ్గించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు తగని బుద్ధిచె బుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు రామాంజనేయులు,ఇబ్రహీం,మధురెడ్డి,రవి,వెంకటరాముడు, దస్తగిరి,లాలప్ప,అక్బర్,నవీన్,మస్తాన్,ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

ఒక దేశం - ఒకే ఎన్నిక చాల అవసరం

నందికొట్కూరు,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త: దేశ ఎన్నికల్లో సంస్కరణల కోసం ఒక దేశం-ఒకే ఎన్నిక ఎంతో అవసరం ఉందని ఎబివిపి కళామంచ్ జిల్లా కన్వీనర్ నాగరాజు తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు స్వాతంత్రం పొందిన తరువాత అనేక రాష్ట్రాల అసెంబ్లీ మరియు లోకసభ ఎన్నికలను ఏక కాలంలో నిర్వహించాలని, మన రాజ్యాంగ నిర్మాతలు ఒక దేశం-ఒకే ఎన్నిక అనే ప్రక్రియను ప్రారంభించారు. అయితే వివిధ కారణాల వల్ల ఈ ప్రక్రియలో అంతరాయం ఏర్పడిందని, దాంతో పాటు క్రమంగా ప్రతి సమయంలోనూ దేశంలో ఎక్కడో ఒక దగ్గర ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇలా ప్రతి సమయంలోను ఎన్నికల పద్ధతి ఉండడం వలన దేశానికి సంభంధించిన నిర్ణయాలు తీసుకోవడంపై ప్రతికూల ప్రభావాలు ఉంటాయఅని ఆయన తెలిపారు.

జగనన్న కాలనీలో
తాగునీటి ట్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు

మద్దికెర,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : మండల పరిధిలోని పెరవలి గ్రామంలో వెలసిన జగనన్న కాలనీ లో తాగునీటి ట్యాంకు ఏర్పాటుకు ప్రతిపాదనలు ఏర్పాటు చేసినట్లు జడ్‌పిటిసి మురళీధర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. త్వరలో అంగన్‌వాడి సెంటర్,ప్రాథమిక పాఠశాలకు కూడా ప్రతిపాదనలు పంపుతామని తెలియజేశారు. నీటి పారుదల శాఖ అధికారులు,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీతో..పెన్షన్‌దారులకు ఆర్థిక భద్రత..!

కర్నూలు రూరల్,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : పెన్షన్ల పంపిణీతో పెన్షన్‌దారులకు ఆర్థిక భద్రత ఉంటుందని వైసిపి సీనియర్ నాయకులు ఆర్ ఏసేపు,సచివాలయ కన్వినర్ టి సురేష్‌లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో కొత్తగా మంజూరైన పెన్షన్లను పెన్షన్‌దారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పెన్షన్‌ను లబ్దిదారుల ఇంటి వద్దకే అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పెన్షన్లు తీసుకున్న వారు మరణిస్తే వారి స్థానంలో నూతన పెన్షన్లు మంజూరు అయ్యేవన్నారు. పెన్షన్ నగదు కూడా వారి చేతి కందాలంటే పంచాయతీ ఆఫీసుల దగ్గర పడిగాపులు కాయాల్సి వచ్చేదని,ఒక్కొక్కసారి వారు ఎన్నో అనారోగ్య సమస్యలు కూడా ఓర్చుకుని పెన్షన్ల పంపిణీ దగ్గర బారులు తీరిన లైనులో తీసుకునేవారని అన్నారు. సిఎం జగన్ పాదయాత్రలో పెన్షన్‌దారుల ఇబ్బందులు దగ్గరుండి గమనించి రాష్ట్రంలో ఉన్న పెన్షన్‌దారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండ సచివాలయాలను ఏర్పాటు చేసి వాలంటరీల ద్వారా పెన్షన్ సొమ్మును లబ్దిదారుల చేతికి సూర్యుడు ఉదయించకముందే అందరికి అందచేస్తున్నారన్నారు. అనంతరం లబ్దిదారులు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామని తెలిపారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ నూతన పింఛన్‌లు

కొతాళం, సెప్టెంబర్04, ప్రభాతవార్త ; అర్హులైన ప్రతిఒక్కరికీ నూతన పింఛన్‌లు మంజూరయ్యాయని వైసీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ నూతనంగా మంజూరైన 37 పింఛన్‌లను అర్హులైన అవ్వతాత, వికలంగులు, వితంతువులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్సీపీ ప్రభుత్వమని చెప్పారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలందరూ లబ్ధి పొందుతూ సంతోషంగా ఉన్నారన్నారు. పంచాయతీ కార్యదర్శి ఆంజనయులు, సర్పంచ్ పాల్‌దినకర్, ఉప సర్పంచ్ తిక్కయ్య, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, మాజీ సర్పంచ్ అవతారం,సమద్,ఉమాపతి,రాజమహ్మద్,భీమేష్,రామకృష్ణ, వీరేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శివశంకర్‌నగర్‌లో పర్యటించిన కౌన్సిలర్

- సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ

ఆదోనీల్‌గల్, సెప్టెంబర్04, ప్రభాతవార్త ; ఆదోని పట్టణంలోని 21వ వార్డు శివశంకర్‌నగర్‌లో ఆ వార్డు కౌన్సిలర్ లక్ష్మిదేవి సోమవారం సాయంత్రం పర్యటించారు. ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరింది. బాధితులను పరామర్శించి ఇళ్ల మధ్యలోకి నీరు చేరకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈఎస్ఐ ఆస్పత్రికి గోడ నిర్మించడం, పక్క పొలాల్లోనే నీరు ఇటువైపే రావడం వల్ల పల్లపు ప్రాంతంలో ఇల్లు నిర్మించుకోవడంతో నీరు చేరిందని తెలిపారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తామని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు.

15 తులాల వెండి విరాళం

పెద్దకడబూరు,సెప్టెంబర్ 4,ప్రభాతవార్త:మండల పరిధిలోని కంబదహాలు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి ఆదే గ్రామానికి చెందినటిడిపి నేత ఆర్.నరసింహారెడ్డి 15 తులాల వెండిని విరాళం ఇచ్చారు.సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకొని ఆలయ ప్రధానపూజారి వెంకయ్య చేతుల మీదుగా విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఆంజనేయస్వామి ఆశీస్సులు చల్లగా ఉండాలని స్వాములవారికి తమవంతుగా విరాళం ఇచ్చి మొక్కులు తీర్చుకోవడం జరిగిందన్నారు.శ్రావణమాసం సందర్భంగా ఆంజనేయస్వామికి వడ్డాణం రూపంలో వెండిని విరాళం అందజేయడం జరిగిందన్నారు.

రైతుబజార్‌ను పున:ప్రారంభించాలి

పత్తికొండ,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : పట్టణంలో రూ.70లక్షల ప్రజావ్యయంతో నిర్మించి వృధాగా పడి ఉన్న రైతుబజార్‌ను పున:ప్రారంభించాలని ఏపి రైతుసంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు పుచ్చికాలమాల రాముడు,ఈ సిద్దయ్యగౌడ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఏపి రైతుసంఘం ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుబజార్ పందులు,బర్రెలకు నిలయంగా ఉందన్నారు. సంబంధిత అధికారులు సూపర్‌వైజర్,వాచ్‌మెన్ అటువేపు కన్నెత్తి చూడకపోవడం భాదాకరమన్నారు. ఎవ్వరు కూడా రైతుబజార్‌ను ఉపయోగించుకోకపోవడం వలన ప్రభుత్వ,ప్రజా ధనం వృధా అవుతుందని వాపోయారు. అలాగే రోడ్‌సైడ్ వ్యాపారం చేయడం వలన ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని వారికి సంబంధిత రైతుబజార్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం నాయకులు రమేష్,ఎస్ఎఫ్ఐ నాయకులు మధు,తుగ్గలి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రంగరాజు,తుగ్గలి సిఐటియు అధ్యక్షులు ప్రతాపు, తుగ్గలి రైతుసంఘం మండల కార్యదర్శి శ్రీనివాసులు,మాజీ డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

'పేదలకు భూములిస్తే తెదేపా నేతలకు కక్ష ఎందుకు ..?'

:- భూ పంపిణీ అడ్డుకోవడానికి ప్రయత్నించడం సిగ్గుచేటు

కొలిమిగుండ్ల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త : ప్రభుత్వం భూములు లేని, పేద ప్రజలకు భూములిస్తే తెలుగుదేశం పార్టీ నాయకులకు కక్ష ఎందుకని వైసీపీ యువనేత బోయ జగన్, గొర్విమానుపల్లె గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ప్రశ్నించారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పేదలకు భూములు దక్కకుండా చేయడానికి టిడిపి నేతలు అనేక ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. భూ పంపిణీకి సంభంధంలేని కొండలు, గుట్టలు వున్న పొలాలను, భూపంపిణీ చేస్తున్నట్లు గొర్విమానుపల్లె తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు దగ్గరుండి ఫోటోలు తీయించి, కొన్ని పత్రికల్లో రాయించడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని వైసీపీ నేత బోయ జగన్ అన్నారు. సాగుకు అమోదయోగ్యమైన భూములు, ముందుగానే సాగు చేసుకుంటున్న భూములకు మాత్రమే అర్హులైన పేద ప్రజలు దరఖాస్తు చేసుకోవడం జరిగిందని, అధికారులు నిభంధనలమేరకే భూపంపిణీ చేపడతారని అన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు భూములు ఇస్తే, వారికి ఓ ఆధారం దొరుకుతుందని అన్నారు. రాజకీయ పార్టీల నేతలు ప్రజలకు మంచి జరుగుతుంటే ప్రోత్సహించాల్సింది పోయి, అడ్డుకోవడం వింతగా వుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకుల తీరును ప్రతి ఒక్కరూ విమర్శిస్తున్నారని, ఇప్పటికైనా వారి వైఖరి మార్చుకొని పేద ప్రజలకు మంచి జరగడానికి సహకరించాలని కోరారు. కోర్టులో వేసిన పిటిషన్ ఉపసంహరించుకోవాలని వారు కోరారు. అనర్హులు వుంటే తొలగించమని డిమాండ్ చేయవచ్చని, అసలు భూపంపిణీనే జరగకుండా చూడాలని ప్రయత్నించడం తీవ్ర బాధాకరమని వైసీపీ నేత జగన్, రామాంజనేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు పెద్దగుర్రన్న, కంబగిరిస్వామి, రామచంద్రుడు, తిక్కగుర్రన్న తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి భూమిపూజ

ఉయ్యాలవాడ,సెప్టెంబర్4,ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆర్ పాంపల్లె గ్రామంలో ఉన్నటువంటి దత్తాత్రేయ స్వామి ఎంతో ప్రసిద్ధి కలిగివారని ఎవరు ఏమి కోరినా వెంటనే నెరవేర్చగలిగే గొప్ప దేవుడని ప్రజల నమ్మకం.పాంపల్లె గ్రామంలో వెలసిన దత్తాత్రేయ స్వామి క్రీ.శ.సుమారు 500 సంవత్సరాల చరిత్ర కలిగినదని అది ఇప్పుడు శిథిలావస్థకు చేరినందునా దీని స్థానంలో కొత్త దేవాలయాన్ని నిర్మించబోతున్నామని ఆలయ కమిటీ పెద్దలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ దత్తాత్రేయుడిని బ్రహ్మ,విష్ణు మరియు మహేశ్వరుల అవతారమైన దైవస్వరూపడిగా భావిస్తారు.దత్త అనే పదానికి సమర్పించిన అనే అర్థం ఉంది.త్రిమూర్తులు ఆర్తి మహర్షి మరియు అనసూయ దంపతులకు పుత్రుడి రూపంలో తమను తాము సమర్పించుకున్నారు.కనుక అతనికి దత్త అనే పేరు వచ్చిందని పెద్దల నమ్మకం.దత్తాత్రేయుడు ఎంతో ప్రసిద్ధి కలిగిన దేవుడు.మన కర్నూలు,నంద్యాల జిల్లాల మొత్తం మీదుగా పాంపల్లె,ఎస్ లింగందిన్నె,కర్నూలు జిల్లాలో మాత్రమే ఆలయాలు ఉన్నట్లు వారు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డెమాను గోపాల్‌రెడ్డి,రామచంద్రారెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి,తిమ్మారెడ్డి,ఆలయ అర్చకుడు సీతంబ్రాచారి,నాగబ్రహ్మాచారి,గ్రామ పెద్దలు ,ప్రజలు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ పై శిక్షణ తరగతులు

బనగానపల్లెరూరల్, సెప్టెంబర్4,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు సోమవారం మండలంలో గల గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి,డిజిట ల్ అసిస్టెంట్లకు మరియు పంచాయతీ సెక్రటరీకి డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ పై శిక్షణ తరగ తులను సబ్ రిజిస్ట్రార్ శ్రీధర్ గుప్తా ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ మేరకు శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ శిక్షణ తరగతులు ఒక్కొక్క బ్యాచ్‌కు ఐదు రోజులపాటు ప్రభుత్వం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే మొదటిరోజు మొదటి బ్యాచ్ మిట్టపల్లి డిజిటల్ అసిస్టెంట్ సుభాష్,తమ్మడపల్లె పంచాయతీ సెక్రటరీ లక్ష్మినారాయణ,యనకండ్ల డిజిటల్ అసిస్టెంట్ సురేష్‌కు సబ్‌రిజిస్ట్రార్ శ్రీధర్‌గుప్తా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

'ఒనుండి శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలు ..'

కొలిమిగుండ్ల, సెప్టెంబరు 4, ప్రభాతవార్త : ఈనెల 6వ తేదీ నుండి త్రైత సిద్ధాంతం, ప్రభోధాసేవా సమితి - ఇందూ జ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని మీర్జాపురం గ్రామంలో శ్రీ క్రిష్ణాష్టమి వేడుకలను నిర్వహించడానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు పోరెడ్డి రామక్రిష్ణారెడ్డి, పిఎంహెచ్ నాయుడు వెల్లడించారు. సోమవారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని ఎర్రబోతుల కార్యాలయంలో ఉమ్మడి కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డిని కలిసి త్రైతసిద్ధాంత కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీచైర్మేన్ చేత కరపత్రికలను ఆవిష్కరించారు. 6న శ్రీ కృష్ణుడు విగ్రహాన్ని ప్రతిష్ఠించి 11వ తేదీన సాయంత్రం ఊరు ఎరిగింపు(ఊరేగింపు) కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల, మీర్జాపురం కమిటీ సభ్యులు, మహేశ్, రాజా, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లు
అమ్మకానికి పెట్టడం సిగ్గుచేటు...

**నంద్యాల టౌన్,సెప్టెంబరు 4, ప్రభాతవార్తఃఃః

కురిసిన వర్షానికి నీట మునిగిన పంటపొలాలు

వెల్దుర్తి,సెప్టెంబర్4,ప్రభాతవార్త : వెల్దుర్తి మండలంలో గత రెండు రోజులకుగా కురిసిన వర్షాలకు ప్రత్తి,కంది, ఆముదం పంటలు నీట మునిగాయి.మండలంలోని పలు గ్రామాల్లో వాగులు,వంకలు పొంగి పొర్లాయి.చెరువులకు వాన నీరు వచ్చి చేరింది.యల్.నగరం గ్రామపంచాయతీ పరిధిలోని పిక్కిలివానిపల్లి గ్రామంలో చెరువు నిండి పొంగి పొర్లింది.దీంతో చెరువుకు సమీపంలోని వంక నీటి ప్రవాహంతో ప్రక్కనే ఉన్న రైతు పద్మనాభం పొలంలో గట్టు తెగి వానీరు ప్రవహించింది.అతను సాగుచేస్తున్న ప్రత్తిపంట మొత్తం నీటిలో మునిగింది.గతంలో సైతం ఇదే రైతు పొలంలో వానీటి ప్రవాహంతో పంట నష్టపోయాడు.నష్టపోయిన ఇలాంటి రైతులను ప్రభుత్వం,అధికారులు ఆదుకోవాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.మండలంలోని రామళ్లకోట గ్రామంలోని గొల్లవీధిలో ఇళ్ల ముందు పెద్ద వంకలా వానీరు ప్రవహించింది. దీంతో కాలనీవాసులు బయటకు రావాలంటే చాలా ఇబ్బందులు పడ్డారు.ఆ కాలనీ అంతా బురద మయం అయ్యింది.అదే గ్రామంలోని తేరు బజారులో ఉన్న తారకేశ్వర ఇంటి వెనుక భాగం మట్టిమిద్దె ఈ వర్షానికి కూలి పోయింది.ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణపాయం జరుగలేదు.ఆస్తినష్టం జరిగింది.అదేవిధంగా వెల్దుర్తి పట్టణ సమీపంలోని వంక సైతం ప్రవహించింది.ఈ వర్షానికి ప్రత్తి ,కంది,ఆముదం పంటలు నీట మునిగిన విషయంపై మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష మాట్లాడుతూ ఆ పంటలకు ఈ వానతో ఊపిరి పీల్చుకున్నట్లయ్యిందన్నారు.రైతులు అధైర్యపడవద్దని,వర్షపు నీటి నిల్వ ఉన్న పొలాల్లో రైతులు నీటి నిలువ ఉండకుండా చూసుకోవాలని కోరారు.అయితే ఇప్పటివరకు మండలంలో దాదాపు 570 ఎకరాల్లో సాగుచేస్తున్న వేరుశనగ రైతులకు వాన రాకపోవడంతో వారికి తీవ్ర నష్టం జరిగిందని ఈ విషయాన్ని జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారులకు నివేదికలు పంపామని ఏఓ అన్నారు.

-ఆర్‌బికెలో రైతులకు అందుబాటులో ఎరువులు - ఏఓ అక్బర్‌బాష

మండలంలోని అన్ని ఆర్‌బికెలో రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయాధికారి అక్బర్‌బాష తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిఏపి రూ.1350,14-35-14 రూ.1486,28-28-0 రూ.1479,20-20-0-13 రూ.1100 (ఒక బస్తా) ధర ఉందని ఈ ఎరువులు కావాల్సిన రైతులు తమ గ్రామాల్లోని ఆర్‌బికె(రైతు భరోసా కేంద్రాల)కు వెళ్లి సంప్రదించి తగిన నగదు చెల్లించి తీసుకోవాలని కోరారు.

వైయస్ఆర్ నగర్‌లో డ్రైనేజీ అస్తవ్యస్తం

నంద్యాల సిటి,సెప్టెంబరు 4, ప్రభాతవార్తఃి నంద్యాల పట్టణ శివారులోని వైయస్ఆర్ నగర్‌లో 38వ వార్డులో డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో వర్షపునీరు రోడ్లపైనే నిలిచి ఉంది. అధికారులు ఇక్కడ సక్రమంగా రోడ్లు, డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేయలేదు. ఈక్రమంలో మారెమ్మగుడి పక్కన ఉన్న అంతర్గత రోడ్లపైనే గత మూడు రోజుల నుంచి వర్షపునీరు నిల్వ ఉండడంతో దోమలు, అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉదని కాలనీకి చెందిన టిడిపి నాయకుడు ప్రసాద్ అవేదన వ్యక్తం చేశారు. దీంతో సమస్యను పరిష్కరించాల్సిందిగా మున్సిపల్ సిబ్బందికి తెలిపినట్లు ప్రసాద్ తెలిపారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా 52 మంది ఎంపిక

-జిల్లాలో గురుపూజోత్సవం సందర్భంగా నేడు కలెక్టరుచే సన్మానం

నంద్యాల విద్య,సెప్టెంబరు 4, ప్రభాతవార్తఃి జిల్లాలో గురుపూజోత్సవం పురుస్కరించుకొని జిల్లాలో 52 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికచేశారు. వీరికి డా.సర్వేపల్లి రాధకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సెప్టెంబరు 5న ఎంపిక కాబడిన ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సమూన్ అధ్వర్యంలో 2023 సంవత్సరానికి 52 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా విద్యా శాఖాధికారి కె సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వీరిలో గ్రేడ్-2 హెచ్ఎంలు 9 మంది. ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఒకరు.కెజిబిపి ప్రిన్సిపాల్స్ ఇద్దరు, స్కూల్ అసిస్టెంట్లు 18 మంది, పిజిటిలు ఒకరు. స్కూల్ అసిస్టెంటు పిజికల్ డైరెక్టరు ఒకరు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు 11 మందిని, జూనియర్ కళాశాల లెక్చరర్‌లు 4 మంది, సెంటా అవార్డు పొందిన 5 మంది ఎంపిక య్యారు. పాఠశాల సంచాలకులు ఉత్తర్వల మేరకు ఈ సంవత్సరం ఇంగ్లీషు మీడియంలో బోధన చేస్తు విద్యార్థులకు అత్యున్నత విద్యాబోధన అందిస్తున్న వారు 5 మంది ఇంగ్లీషులో శ్రీకళ, లెక్కల్‌లో సంజీవరెడ్డి, ప్రైమరీలో అలపాటి మాధవి, సైన్స్‌లో పొట్టెటీ ప్రవీణా, సోషల్‌లో రమణలు ఎంపికయ్యారు. వీరికి కలెక్టరేట్‌లోని వైయస్ ఆర్‌సెంటనరీలో మంగళవారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైందని అందరు హాజరు కావాలని డిఇఒ కోరారు.

హైదరాబాద్‌కు వెళ్ళి పెన్షన్ అందజేత

మంత్రాలయం,సెప్టెంబర్ 3,ప్రభాతవార్త: మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన వాలంటీర్ నాగరాజు హైదరాబాద్‌కు వెళ్ళి పెన్షన్ నగదు అందజేశాడు.గ్రామానికి చెందిన ఈడిగ రాజేశ్వరి అనారోగ్యంతో హైదరాబాద్‌లో ఉంటోంది.అయితే సెప్టెంబర్ నెలకు గాను ప్రభుత్వం పెన్షన్ నగదు రావడంతో రాజేశ్వరి హైదరాబాద్‌లో ఉన్న సమాచారం తెలుసుకొని స్వయంగా తాను హైదరాబాద్ వెళ్ళి పెన్షన్ నగదు అందించి తన మానవత్వాన్ని చాటుకున్నాడు.

సీఎస్ డా.కె.ఎస్.జవహర్ రెడ్డికి ఘన స్వాగతం

కర్నూలు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త : మంత్రాలయ శ్రీ రాఘవేంద్ర స్వామి 352వ ఆరాధనోత్సవాలలో పాల్గొననున్న సందర్భంగా సోమవారం ఉదయం కర్నూలు పోలీసు అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రబుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్. జవహర్ రెడ్డికి జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఐజి సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, సెబ్ అదనపు ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, మున్సిపల్ కమీషనర్ భార్గవ్ తేజ, డిఆర్ఓ నాగేశ్వరరావు, ఆర్డీవో హరి ప్రసాద్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన పోలీసు అతిథి గృహం నుండి మంత్రాలయానికి బయలుదేరి వెళ్లారు.

హైకోర్టు జడ్జికి స్వాగతం పలుకుతున్న జిల్లా కలెక్టరు ఎస్పీ

నంద్యాల,సెప్టెంబరు 4, ప్రభాతవార్తఃి

నంద్యాల జిల్లా పర్యటనకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి డివిఎస్ఎస్ సోమయాజులు సోమవారం వచ్చారు. జిల్లా పర్యటనకు వచ్చిన హైకోర్టు జడ్జికి జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ జిల్లా ఎస్పీ కె రఘువీర్‌రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. జిల్లా కొత్తగా ఏర్పడిందని ఇక్కడున్న సమస్యలను పరిపాలన ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అధికారుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో వ్యవసాయం, పారిపరిశ్రమ, పశుసంవర్థ వంటి అంశాలపై అరాతీసి పంట పొలాలు పచ్చగా ఉండడం చూసి ఆనందం వ్యక్తం చేశారు.

అహోభద్ర..వీరభద్ర..!

:- అంగరంగ వైభవంగా శ్రీ వీరభద్రేశ్వర స్వామి నందికోలు ఉత్సవం

హోళగుంద,సెప్టెంబరు 4,ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో వెలసిన శ్రీ వీరభద్రేశ్వర స్వామి నందికోలు ఉత్సవం సోమవారం అశేష భక్తజనుల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ నిర్వాహకులు,వేదపండితులు రాచయ్య స్వామి, పంపయ్యస్వామిల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నుండే వీరభద్రస్వామి దేవాలయం నందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ఎల్లార్తి,వందవాగిలి,నెరణికి,హోళగుంద తదితర చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి భజన కార్యక్రమం నిర్వహించారు. శ్రావణ మాసం మూడో సోమవారం కావడంతో తెల్లవారు జామున శ్రీ వీరభద్రేశ్వర స్వామి వేషాధారణతో దేవాలయం నుండి గ్రామపురవీధుల గుండా గ్రామశివారున బావి వద్ద గంగమాత పూజ నిర్వహించి అక్కడి నుండి మేళతాళాలతో శ్రీ వీరభద్రేశ్వర స్వామి వేషాధారణతో అహోభద్ర..అహోవీరభద్ర అంటూ ప్రవచనాలు చెబుతూ,భక్తులు శాస్త్రాలు గుచ్చడం తదితర కార్యక్రమాలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమాలను భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామంలో నందికోలు ఉత్సవంతో ఊరే గింపుగా దేవాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామపెద్దలు, దేవాలయ పురోహితులు రాచయ్య స్వామి మాట్లాడుతూ గత 16ఏళ్ల నుండి గ్రామంలో ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా జరపడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ ఏడాది రైతన్నలు తమపొలాల్లో వేసుకున్న పాడిపంటలు సంపృద్ధిగా పండి సకాలంలో వర్షాలు కురవాలని వారు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అలాగే దేవాలయంలో భక్తుల సహకారంలో మరుగ్గా నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి ఆంధ్రా భక్తులే కాకుండ శిరుగుప్ప,బళ్లారి,రాయచూర్ తదితర రాష్ట్రాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

స్పందన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో ఉండాలి - జిల్లా కలెక్టరు

నంద్యాల,సెప్టెంబరు 4, ప్రభాతవార్తఃి జగనన్నకు చెబుదాం స్పందన ఫిర్యాదులను ప్రజలు సంతృప్తి చెందేస్థాయిలో నాణ్యతతో నిర్ణిత గడువులోగ పరిష్కరించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వైయస్ఆర్ సెంటనరీహాల్‌లో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. డిఆర్వో పుల్లయ్య, జిల్లా ఉన్నతాధికారులు, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజా విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి పరిష్కరించాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందకపోతే మళ్లి రీఓపెన్ అయ్యే అవకాశం ఉందన్నారు. అడిట్‌లో ప్రజలు అసంతృప్తి చెందిన కేసులు రీ ఓపెన్ ధరఖాస్తులపై దృష్టిపెట్టాలన్నారు. ప్రజా సమస్యల్లో కొన్ని వినతులు నంద్యాలమండలం చాపిరేవుల గ్రామస్థులకు ప్రభుత్వం వారు 1972లో ఎస్సి,ఎస్టీ, బిసి వారికి 32 మంది సభ్యులకు పాండురంగాపురం గ్రామంలోని సర్వేనం.349/1లో 8.50 ఎకరాలు, 349/2లో 3.88 ఎకరాల భూమిని డి పట్టాగా చేసి ఇచ్చారు. మాకందరికి పట్టాదారు పాస్‌పుస్తకాలు అన్‌లైన్ ఎక్కించి మాకు న్యాయం చేయాలని ధరఖాస్తుచేసుకున్నారు. నంద్యాల పట్టణం నూనెపల్లెకు చెందిన బి శశికళ తహశీల్దార్ కార్యాలయంలో జూలై నెలలో లీగల్‌హెర్ సర్టిఫికెట్ కోసం అప్లయి చేస్తే ఇంతవరుకు రాలేదని ఇప్పించాలని కోరారు. పాములపాడు మండలం కొత్తబానకచర్ల నివాసి శ్రీనివాసులు తన కుమారుడు మరణించారని భార్యకు కూడ ఆరోగ్యం సరిగా లేదని ఆర్థికసాయం అందించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో 142 మంది అర్జీదారులు తమ సమస్య పరిష్కారానికి వినతులు ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటి సిఇఒ సుబ్బారెడ్డి, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బి.అగ్రహారం గ్రామంలో తాగునీటి సమస్యను బీవీకి వివరిస్తున్న గ్రామస్థులు

- జగన్ పాలనలో పాతికేళ్ల వెనకపడ్డ ఏపీ - మాజీ ఎమ్మెలే బీవీ

గోనెగండ్ల సెప్టెంబరు 4 ప్రభాతవార్త : జగన్ పాల నలో ఏపీ అభివృద్ధిలో పాతికేళ్ల వెనకపడిందని మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నా రు.సోమవారం గోనెగండ్ల మండల పరిధిలోని బి.అ గ్రహారం గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమంలో బాగంగా ఆయన పర్య టించారు. బి.అగ్రహారం గ్రామంలో రాత్రి భస చేశారు.ప్రజలతో సమావేశమ య్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నా రు.గ్రామంలో సీసీరోడ్లు,డ్రైనేజి,తాగునీటి సమస్య ఉందని గ్రామస్థులు బీవీ దృష్టికి తీసుకువచ్చారు.సమస్యలను టీడీపీ పరిష్కరిస్తుందని వారికి హమీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన పార్టీ జెండాను గ్రామంలో ఎగుర వేశారు.అనంతరం సాయంత్రం బైలుప్పల గ్రామానికి బయలు దేరారు. బైలుప్పల గ్రా మంలో జెండాను ఎగుర వేశారు. గ్రామంలో పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమ స్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే చంద్రబాబు చేసే అభివృద్ధి పనులను గురించి వివరించా రు.గ్రామ ప్రధాన కూడళ్లలో ప్రజల నేద్దేశించి బీవీ ప్రసం గిస్తూ సీఎం జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధిలో దేశంలోని అన్ని రాష్ట్రల కంటే వెనక పడి పోయిందని తెలిపారు.రాష్ట్రకు కొత్తగా పరిశ్రమలు రాక పోగ ఉన్న పరిశ్ర మలు కూడా తెలంగాణ,తమిళనాడు, మాట్లాడుతూ రైతులతో కలిసి సమావేశం నిర్వ హించి వైసిపి ప్రభుత్వంలో కర్నాటక రాష్ట్రలకు వలస పోతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదిర్శ తిరుపతయ్యనాయుడు,బసప్ప,చిన్ననేలటూరు నాగన్న,కులుమాల రాముడు,రమేష్‌నాయుడు పాల్గొన్నారు

కెమికల్స్ అండ్ ఫెర్టిలైజర్స్ స్టాడింగ్ కమిటీ -కన్వీనర్ సంజీవ్‌కుమార్

కల్లూరు,సెప్టెంబరు 4, ప్రభాతవార్తఃి చెన్నైలో సిఐపిఇటి మెడికల్ డివై ఇండస్ట్రీ అయా సంస్థల అభివృద్ధి గురించి విద్యార్థులతో ఎంపీ సంజీవ్‌కుమార్ చర్చించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఉపయోగపడుతున్నాయని సచివాలయ వ్యవస్థ ద్వారా కూడ ప్రజలకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా భారతదేశంలో తయారు అవుతున్న ప్లాస్టిక్ వేస్ట్ మేటిరియల్ కేవలం 30 శాతం మాత్రమే రిసైక్లింగ్ చేయగలుగుతున్నారని దీని వల్ల పర్యావరణ కాలుష్యం అధికమవుతుంది. కావునా బయోప్లాస్టిక్ మెటీరియల్ కంపెనీలను ప్రొత్సహించాలని ఎంపీ కోరారు. ఈప్లాస్టిక్ వాడకం ద్వారా భూ రసాయనాలు దెబ్బతింటున్నాయని ప్లాస్టిక్ వేస్ట్ మ్యాపింగ్ జియోగ్రఫిక్ సమాచారం సిస్టం మరియు శాటిలైట్ ఇమేజ్ క్లాసిఫికేషన్ వంటి అధునిక పద్ధతుల ద్వారా ఈ సమస్యలను అధికమించవచ్చని ఎంపీ సంజీవ్‌కుమార్ సూచించారు. ఈకార్యక్రమంలో తమిళనాడు ప్రభుత్వ కార్యదర్శులు,కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో హైకోర్టు జడ్జి

ఆళ్లగడ్డ,సెప్టెంబరు 4, ప్రభాతవార్తఃి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జడ్జి డివిఎస్ సోమయాజులు సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. జడ్జికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం దిగువ అహోబిలంలో స్వామివారిని అమ్మవారిని దర్శన ఏర్పాటు చేశారు. ఆలయానికి చెరువులో ఉన్నటువంటి శ్రీచక్రవట నరసింహస్వామి వారి సన్నిధిని యోగనంద నరసింహస్వామి వారిని కూడ జడ్జి దర్శించుకున్నారు. సాయంత్రం అహోబిలంలో శ్రీమాలో నరసింహస్వామి వారి అరాధనలో పాల్గొని పిఠాధిపతి వారిచే మంత్రాక్షతలను పొందారు.

నమో నమ: ఉగ్ర నరసింహా.... పాహిమాం... పాహిమాం...

- కిక్కిరిసిన ఉరుకుంద పుణ్యక్షేత్రం.....
- సోమవారం నాడు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
- ఉరుకుంద ఈరన్నస్వామి వారికి ప్రత్యేక పూజలు
- వేల సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు

కౌతాళం, సెప్టెంబర్04, ప్రభాతవార్త ; నమో నమ:.... ఉగ్ర నరసింహా... పాహిమాం... పాహిమాం... అంటూ భక్తులు ఉరుకుంద ఈరన్నస్వామివారిని పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. ఇసుక వేస్తే రాలనంత జనం ఉరుకుంద పుణ్యక్షేత్రంలో కనిపించారు. ఆదివారం, సోమవారం పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని తలనీలాలు సమర్పించి, వంటావార్పుతో స్వామివారికి నైవేద్యం అందించి, మొక్కులు చెల్లించుకున్నారు. మూడో శ్రావణమాస సోమవారం కావడంతో వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వర్షాన్ని సైతం లెక్కజేయకుండా భక్తులు వంటావార్పును తయారు చేసుకుని స్వామివారికి నైవేద్యం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచేగాక తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, కేరళ తదితర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా తాగునీటి వసతి, స్నానపు గదులు, వసతి, అన్నదానం తదితర సౌకర్యాలను ఆలయ ఈఒ వాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

అన్నదాతల తల రాతలు మారాలంటే సైకో పోవాలి

కోవెలకుంట్ల,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : రాష్ట్రంలో ఉన్న రైతన్నల తల రాత మారాలంటే సైకో పోయి బాబు రావాలని మాజీ యయల్ఎ బిసి అన్నారు.భవిష్యత్తుకు గ్యారెంటీ పోగ్రాంలో బాగ ంగా సోమవారము సాయంత్రము బిసి నియోజక వర్గంలోని గుల్లదుర్తి గ్రామంలో పర్యటించారు ఈ సందర్భముగా అక్కడి టిడిపి నాయకులు శ్రీనివాసరెడ్డి సుదర్శణరెడ్డి కాతా బాస్కరరెడ్డి ,రవి అద్వర్యంలో ఘన స్వాగతము లబించింది. అనంతరము అయన గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ మీరంతా ఆశీర్వదిస్తే బాబు ముఖ్యమంత్రి అయితే అన్నదాతలకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు.బాబు వస్తే ప్రాజెక్టులకు మోక్షం లబిసుందని చెప్పారు.. రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులప చంద్రబాబుకు అవగాహణ ఉందని చెప్పారు. అలాగే రైతులు రెండు పంటలు సాగు చేయడానికి ముందు మూపుతో ప్రాజెక్టుల్లో నీటిని నిల్వ చేసి రైతన్నలకు అండగా ఉంటారని చెప్పారు. పోలవరము పూర్తి అయితే మన ఎపిలోని రైతుల రాతలు మారుతాయని చెప్పారు. అలాగే ఏటా రూ 20000 పెట్టుబడి సహాయం చేస్తామని చెప్పారు. ముఖ్యంగా నేటి సైకో వల్ల రాష్ట్ర అని న్నిదాలు నాశనము అయిందని చెప్పారు. అలాగే మన భవిష్యత్తు 4సంవత్సరాలు గ్యారెంటీ లేకుండా పోయిందన్నారు. బాబు వస్తే మన పిల్లల భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని చెప్పారు. మీరు బాగుగా ఆలోచించి రాబోవు కాలంలో మీ భవిష్యత్తుకు గ్యారెంటి కావాలంటే తెలుగు దేశంను ఆశీర్వదించాలని కోరారు.

స్పందన సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

కర్నూలు మున్సిపల్, సెప్టెంబరు 4, ప్రభాతవా ర్తఃి స్పందన సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తామని నగర పాలక సంస్థ కమిషనరు భార్గవ్ తేజ అన్నారు. స్పందన ఆర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని హామి ఇచ్చారు. జోహరాపురం హౌసింగ్ బోర్డుకు కాలనీకి చెందిన మహబూబ్‌బాష మరియు ఇతరులు వార్త ఆఫీసు నుండి హౌసింగ్ బోర్డుకు వెళ్లె రహదారి పూర్తిగా పాడయిపోయి నడవడానికి కూడ వీలులేకుండా ఉన్నది సమస్యను పరిష్కరించాలని కమిషనరును అభ్యర్థించారు. ప్రకాష్‌నగర్‌కు చెందిన డా.శ్రీరామ ప్రసన్న తమ వీధి యందు ఎంతో కాలంగా డ్రైనేజీ సమస్య ఉన్నదని కావునా వీలైనంత త్వరగా పరిష్కరించాలని కమిషన రును అభ్యర్థించారు. రాయలసీమ గ్రామీణ బ్యాంకు ఎంప్లాయిస్ హౌసింగ్ సొసై టికి చెందిన శ్రీనివాస్ ఇతరులు తమ వీధిలోని ఖాళీ స్థలంల యందు రాజీవ్ గృహాకల్ప మరియు డ్రైవర్స్ కాలనీకి చెందిన మురుగు నీరు. ప్రవేశించుట వల్ల దోమల బెడద, ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని ఈ సమస్యలను త్వర గా పరిష్కరించాలని కమిషనరును అభ్యర్థించారు. స్పందన కర్నూలు నగర పాలక సంస్థ కమిషనరు భార్గవ్‌తేజ, అదనపు కమిషనరు శ్రీ రాములిం గేశ్వర్, ఎస్ఈ వేణుగోపాల్, సిటి ప్లానర్ మీనా కుమారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

హజరత్ షేక్ సుఫీ ఫరీస రహంతుల్లా ఆలై ఉరుసు మహోత్సవం

ఆదోని,సెప్టెంబరు 4,ప్రభాతవార్త : పట్టణంలోని ఫరీసమొల్ల ప్రాంతంలో హజరత్ షేక్ సుఫీ ఫరీస రహంతుల్లా ఆలై 343వ ఉరుసు మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణవాసులు,రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు దర్గాకు తరలివచ్చి పూలమాలలు,శాలువాలు సమర్పించి బాబా యొక్క ఆశీర్వాదాలు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఫరిసామొల్ల ప్రాంతానికి చెందిన టిడిపి స్టేట్ మైనార్టీ కార్యదర్శి గడ్డ ఫకృద్దీన్ ఆధ్వర్యంలో టిడిపి ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడుకు యువత పెద్దఎత్తున బాణసంచా పేల్చి స్వాగతం పలికారు. అలాగే ఫరీసా తాత దర్గాలో ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మీనాక్షినాయుడు పూలమాల,శాలువాతో సూఫీ ఫరీస హజరత్‌ను సత్కరించి ప్రార్థించుకున్నారు. రానున్న 2024అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీ సీట్లను దక్కించుకోవాలని హజరత్ సూఫీ ఫరీస తాత దర్గాలో మనసులో ప్రార్థించుకున్నానని ప్రజలు కూడా తప్పకుండ టిడిపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మీనాక్షినాయుడు తెలిపారు. ఎన్‌బికె టౌన్ ప్రెసిడెంట్ ఎన్ సజ్జద్ హుస్సేన్,ఎంహెచ్‌పిఎస్ టౌన్ ప్రెసిడెంట్ హుసేన్ అహ్మద్,మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్పందనకు 85 ఫిర్యాదులు

కర్నూలు, సెప్టెంబర్ 04, ప్రభాతవార్త : జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి. సర్కార్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందన కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 85 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని 1) మా పొలంలో అక్రమంగా కాలువ తవ్వి, నీరు నిలువ ఉండే విధంగా చేస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని చిప్పగిరి మండలం, ఖాజీ పురం గ్రామానికి చెందిన మాదేవమ్మ ఫిర్యాదు చేశారు. 2) నా ఫేస్ బుక్ కు ఫ్లిప్ కార్టులో రూ. 99 ల కు ఇయర్ బర్డ్స్ ఆఫర్ ఉందని లింకు వచ్చిందని, ఆ లింకును క్లిక్ చేసి, బ్యాంకు ఓటిపి ఎంటర్ చేయగానే నా బ్యాంకు ఖాతా నుండి రూ. 18 వేల 4 వందలు నో బ్రోకరేజ్ క్రింద కట్ అయినట్లు మేసేజ్ వచ్చిందని కర్నూలుకు చెందిన మల్లికార్జున ఫిర్యాదు చేశారు. 3) మా తల్లి అనసూయమ్మ నుండి 28 క్వింటాళ్ళ పత్తిని కొనుగోలు చేసిన కమిషన్ ఏజెంట్, లారీ డ్రైవర్ 19 క్వింటాళ్లు మాత్రమే నని చెబుతున్నారని, పత్తిని అమ్మిన అడ్రస్ కాని, బిల్లులు గాని చూపించకుండా మమ్మల్ని మోసం చేస్తున్నారని నాగాలాపురం కు చెందిన సత్యనారాయణ చౌదరి ఫిర్యాదు చేశారు. 4) అనంతపురంలో వికలాంగుల కోటా క్రింద కోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఆదోనికి చెందిన వ్యక్తి డబ్బులు తీసుకుని మోసం చేశాడని పెద్దకడుబూరు మండలం, దిడ్డి మేకల గ్రామానికి చెందిన నాగరాజు ఫిర్యాదు చేశారు. 5) నాలుగు ఏకరాల పొలానికి ఫేక్ అగ్రిమెంట్ సృష్టించి దౌర్జన్యంగా పోలంలోకి ప్రవేశించి దాడి చేయడానికి ప్రయత్నిస్తున్న వారి పై చర్యలు తీసుకోవాలని పత్తికొండకు చెందిన శాంతకుమారి ఫిర్యాదు చేశారు. 6) నా పొలాన్ని కౌల